రుగులెడతాయి. అంతేనాన్నా పోయిపండుకోండి" అంది మళ్లీ అక్కడే మేం యిద్దరం పండుకోడం నాకు భయంగానేవుంది. అమ్మనికూడా యిక్కడేపడుకోమన్నా. పడుకోకూడదంది. అయితే మామూల్గాలుగా నాగదిలో అక్కా నేను పడుకుంటాం అన్నా. యెంతచెప్పినా వొప్పుకుంది కాదు. తలుపు అవతల గొళ్లెంవేసి చక్కా వెళ్లింది. పద్మ యేడ్పు లంకించుకుంది. తలుపు తీసుకుని అమ్మ వొచ్చింది. 'అమ్మ' పడుకుంటేనే కాని పడుకోను భయంవేస్తూంది అని కూసుంది పద్మ.

సరేనని మమ్మల్నిద్దర్ని మామూల్గాలుగా పెద్దమంచంమీద పడుకోమంది తాను చిన్నమంచంవేసుకుని. నేనా పెద్దమంచంమీదింక పడుకోనన్నా. పరవాలేదు నేజోకడతానంది. అలాపిల్లేగు నీపక్కలోనే పడుకుంటానన్నా. పద్మని ఆ పెద్దమంచంమీద పడుకోమంది. నేను అమ్మపక్కలో హాయిగా పడుకున్నా.

# తాముపన్ని నవలలో తామే.

నెలకంటి లక్ష్మీనరసింహ మూర్తిగారు.

ముఖ్యపాత్రములు

పురుషులు

వకీలు—రమణారావు బి. ఎ. బి. యెల్

వకీలు మేనల్లుడు—శంకరం బి. ఎ

వకీలు బంట్రోతు—వెంకడు

స్త్రీలు

శ్యామలరావు వకీలుకు మూర్తె సుశీల

సుశీలపె తల్లి—మీనాక్షి

౧

రమణారావు అతి కష్టముమీద బి. ఎ. బి. ఎల్ ప్యాసు అయి ప్లీడరుపట్టా పుచ్చుకొన్నాడు. ఈతని మేనల్లుడైన శంకరమును చేరదీసి వానికి చదువుచెప్పించెను. శంకరం తల్లితండ్రిలు ఆతని చిన్నవయస్సునే గతించిరి. శంకరం బి. యె. ప్యాసుఅయినాడు. ఈతను తనమేనమామ వద్ద ప్లీడరుతక్నీదు అవుచున్నాడు. రమణారావు భార్యగతించి రెండు వర్షంబులు కావచ్చినది. ఈతను మరల వివాహము చేసుకొనలేదు. ఈతనికి భార్యఅనుమాట తలుచుకుంటే భయం వేస్తుంది. ఆడవాళ్లు బహుంగ మ్యాళివాళ్లని యీతని యభిప్రాయము

ఇట్లూడ రెయిీనాడు శంకరంబల్లమీద కాగితములను కలములను తోసివైచి కోపముతో వెధవపని యింక నేను చేయను ఎన్నిమారులు యడిగినా మేనమామ పెళ్లికి యిప్పుడు తొందర యేమివచ్చిం దంటాడు. నాకు యిప్పుడు ఇరువది సంవత్సరములు దాటినవి, బి ఏ ప్యాసయినాను. ఇంకా యెన్నాళ్లు యీ బ్రిహ్మచర్యం? మేనమామ వచ్చినతరువాత యీవిషయము స్పష్టంగాఅడిగి పెళ్లిచేయనంటే దేశాంతరం లేచిపోతాను అని వినుగుకొనుచు కలము క్రిందపడవేసినాడు. అనుయమువనే మనరమణారావు అగదిలోనికి ప్రివేశించినాడు. వారికి యీక్రింది సంభాషణము జరిగినది.

ఓరినిర్భాగ్యుడా! కాగితాలన్నీ ఆలాక్రింద వేసినావేమిరా?

81

నాకు ప్లీడరీపని యందు యిష్టము లేదు.

నీకు ఏపనియందు యిష్టము లేదు.

నేను యీపని చేయలేను.

సోమరిగా కూర్చుండి భోజనము చెయ్యగల వా? అన్నమూ బట్టా కంటే నీకింకేమి కావలెను?

నాకు పెండ్లాము కావలెను.

(ఉలికిపడి) ఏమి కావలెను?

పెళ్లాము.

పెళ్లామే?

అవును.

ఓరి దౌర్భాగ్యుడా! నీకప్పుడే భార్య కావలెనే? భార్య అనుమాట తలుచుకుంటే నాకు భయం వేస్తూవున్నది.

భయమా,? ఇంట్లో భార్యయుంటే యెంత సౌఖ్యంగా యుంటుంది.

సౌఖ్యం కాదు దుఃఖం. నేను స్వానుభవంచేత చెప్పుచున్నాను. పిల్లవాళ్లూ బుద్ధిహీనులు తప్ప మరియెవరూ పెళ్లి కావలెనని కోరరు. స్త్రీలు బహుగయ్యాళులు.

ఇప్పుడు మీరు స్త్రీలు మంచివాళ్లు కారని యెంత దూషిస్తువున్నా మీరుకూడా యెప్పుడో స్త్రీల వలలోపడి పెళ్లి కావలెనని కోరేకాలం వస్తుందులెండి.

నేనే?

అవును మీరే.

నేను భార్యను కోరినయెడల నీకు యిరవై వేల రూపాయలు యిస్తాను.

తప్పకుండా యిస్తారా?

తప్పకుండా యిస్తాను?

నాకేనా?

నీకే యిస్తాను.

చేతులో చెయ్యి వెయ్యండి?

ఇదుగో వేస్తానుఅని చేతిలో చేయివేసినాడు.

అయితే నేను వివాహం చేసుకోడం మీకు యిష్టంలేదా.

యెంతమాత్రము యిష్టంలేదు. కాని నీవు వివాహమాడబోయే చిన్నది యిరవై వేల రూపాయలు అరణం తీసుకొని వచ్చేదయితే నేను యిష్టపడతాను. అనిచెప్పి రమణారావు వెళ్లి పోయెను.

౨

ఓసుశీల! నామేనమామ ప్రతిజ్ఞ విన్నట్లయితే నీవెంత దిగులొందుదువో! ఓహృదయేశ్వరీ! నే నేమి చేయుదును. ఈతని హృదయము రాతి తోనో యినుముతోనో నిర్మించినట్లు తోస్తుంది. అని లేచి యిటునటు తిరుగుచుండెను. ఇంతలో మీనాక్షి వచ్చుచున్నది.

మీ మేనమామగారెక్కడ వున్నారు?

అగడిలో యేదో జరూరుపని చూచుకుంటూ వున్నారు.

నీవీవేళ యెందుకురాలేదో తెలుసుకొనిరమ్మని మానుశీల నన్ను పంపినది.

సుశీల, నేను, సుఖపడేయోగం దాటిపోయింది.

ఎందుచేత?

మామేనమామ నాపెళ్లికి వప్పుకొన లేదు.

ఎందుచేత?

ఆయనకు స్త్రీలంటే భయము. ఇంతవరకు మాకు స్త్రీలవిషయంలో వివాదము జరిగి యెప్పుడో యొకప్పుడు మీరుకూడ పెళ్లిఆడుతారని అనేటప్పటికి, మామేనమామ తానటువంటి గాడిదఅవడం తటస్థిస్తే పెళ్లిరోజుననే నాకు 20,000 రూపాయలు యిస్తానని పందెం వేసినాడు. కావున నీవు ఏవిధముననైన పెళ్లియందు యాశజనిం

చునట్లు చేయుము. నీవు పెళ్లి యేూడ సక్కరలేదు లే.

నేనే వివాహ మాడెదను.

అది యెన్నటికి సాధ్యముగాదు. అతని ఆస్తి యంతా విడిచిపెడతాడుగాని నిన్ను మాత్రం పెండ్లి చేసుకొనడు.

అట్లనబోకు.

ఏదీ నీశక్తి చూతాము? అట్లుచేసిన నాకు యిరువదివేల రూప్యములు వచ్చుటయు, మీ సుశీలకి వివాహము జరుగుటయు గలుగును.

శీఘ్రకాలములో చూచి మెచ్చుతావు. పూర్వం, పురుషునికి యిష్టము లేకపోయినను అతన్ని మోహించిన ఒకచిన్నదానికి బలవంతంగా వివాహం చేయించినారు. ఈఆక్టు అమలులోవుండేది. ఇప్పుడు యాఆక్టు వున్నయెడల నీకు 20,000 రూ॥ వచ్చినట్లే అనిచెప్పి వెడలిపోయెను.

3

రమణారావు ఆఫీసుగదిలో కూర్చుండెను. మీనాక్షి తలుపు తట్టును. అంత వకీలుగారి బంట్రోతు యగు వెంకడువచ్చి తలుపుతీసెను. ఆమె లోపలికి ప్రవేశించెను. రమణారావామెను కూర్చోమని యీమెవచ్చుటకు కారణంబేమని యడిగెను.

నేను నిజమైనప్రేమతో మోహించిన యొక పురుషున్ని యేలాగయిన నాకువివాహం చేయించడానికి మీసహాయం కావలెను.

అదెంతపని? అవశ్యంగా చేస్తాను.

నేను ముందుగా ఏమైనను చేయవలెనా?

ఆపురుషునితో మూడుమాట్లు వేరు వేరు సమయములందు రహస్యముగా గడియసేపు మాటలాడి రావలెను. నీవు వెళ్లేటప్పుడు యిద్దరు ముగ్గురు సాక్షులనుపెట్టి మరీవెళ్ల వలెను సుమా!

మీరు నాకొక్క కాగితంముక్కమీద యిలాగులాచేస్తేను కార్యం సఫలం అవుతుందని మీరు వ్రాసియివ్వవలెను. ఆడదానిని కనుక యిట్లు కోరుచుంటిని.

ఏతమాత్రమూ అభ్యంతరము లేదు అని వ్రాసి యిచ్చును.

కాగితము పుచ్చుకొని ఆమె వెడలిపోయెను.

౪

రమణారావుగారు తనలో నాభార్య పోయిన తరువాత స్త్రీలతో చాలాసేపు మాట్లాడినది యీమెయొక్క తెతోనే. స్త్రీలు చూడడానికి సంభాషించడానికి మనోహరంగా వుంటారు. ఇట్లు తలపోయుచు తన ఆఫీసుగదిలోనికి వెళ్లెను. ఇంతలో మరల మీనాక్షి వచ్చినది. వకీలుగారు ఆమెను కొన్నిప్రశ్నలు వేసెను.

నీకేమైన పిల్ల లున్నారా?

నాకు వివాహమే కాలేదు. నాచెల్లెలు కుమార్తెమాత్రం వున్నది. ఆమెకు నావివాహకాలమందు 20,000 రూ॥ వస్తవి అనిచెప్పెను.

ఆమెను మామేనల్లునకు యిచ్చిన బాగుండును. చక్కనివాడు. నీచెల్లెలుకుమార్తెకు 20,000 రూ॥ వస్తవని కాదా చెప్పినావు.

నేకోరిన పురుషున్ని నేను వివాహమాడిన అని చెప్పుచు నాకు మూర్ఛవచ్చునట్లున్నది. అని సోలుచున్నది. ఆమెనురమణావుపట్టుకొను యిక్కడ యెవరు సమీపంలోలేరని యామెను ముద్దుపెట్టుకొన్నాడు. ఇంతలో యామెమూర్ఛ తేరినది.

సాక్షులు ఎవరు? నీవుకోరిన పురుషుడెవడు?

సాక్షులు దగ్గర నేవున్నారు. ఆపురుషుడు మీరేరమణారావుగారు.

మీనాక్షీ! నీవు నాకు తగినదానవే.

ఇంతలో శంకరం, సుశీల వచ్చుచున్నారు. వా

రినిచూచి యావచ్చు స్త్రీ యెవరని మీనాక్షి నడిగెను.

ఆమెయే నాచెల్లెలుకుమార్తె, సుశీల. ఈమె వివాహముకొరకై మిమ్ములను నేను వివాహ మాడితిని. ఆమెను మీమేనల్లుడు వరించినాడు అని చెప్పెను.

శంకరంవచ్చి మామగారు! "నేను భార్యను కావలెనని కోరేటంత గాడిదనయితే"—అహాహ ! నాయిరవై వేల రూపాయలు దయచేస్తారు.

వెధవ యిరవై వేలు! పోనీకాని, నీవాచిన్న దాన్ని వివాహమాడి, నేనా చిన్నదాన్ని పెత్తల్లిని యెలాసుఖపెడతానో నీవా చిన్నదాన్నలా సుఖపెట్టు.

తుదకిదంతా చిత్రంగావుంది. ఇదంతాచూడగా రమణారావుగారు తాముపన్నిన వలలో తామే పడ్డారు.

---

కాళ్ళూరి వ్యాసమూర్తి గారు.
(మద్దెలవీధి, విజయనగరం.)

సీ॥ వీధినేతిరుగాడు వేశ్యరత్నములుండ
  వీధిజూడని ఓఢ్రి వెలమలుండ
రతిచుండు దపమొందు సతతంబు రతుడైన
  శివుడు కోవెల బ్రతిష్ఠింపబడగ
దేవదాసీగృహ దేవగృహంబుల
  నిహము పరంబును హెచ్చరింప
సంసారములబాపు సంకేతములుగాంచ
  సాయంత్రిమునజేరు జనులుగలుగ.
గీ॥ సరస సంగీత నాట్య సంస్కార మొప్ప
  సాటిలేకుండ నున్నది సానివీధి
  వీక్షణీయంబు కోవెల వీధియనగ
  విజయనగరాన మద్దెల వీధివెలయు.

*  *  *  *

(అత్తిలి సూర్యనారాయణమూర్తి గారు,)

'కొలిసేనోయ్'

సీరయిరసీకట్టి
సెంగుమొల్లోదోపి
సేలగట్లూదాటి వచ్చేనోయ్ బావ
ఛెంగు ఛెంగున ఉరకలేశేనోయ్, ౧
నెత్తికెత్తినమోపు
ఉత్తిబెండైపోయె
పదము గొంతూకలిపిగొందామా బావ
పదియుంగలలో మేటి యేశామా ౨

*  *  *

సేతికందినపూలు
సెవిలోనజూకాలు
ఊగీసలాడిస్తు ఊకొట్టుతూ బావ
కలవకన్నులనిన్ను కొలిశేనోయ్‌బావ
నిలువెల్లజల్లు మననిశేనోయ్ బావ 3

---

## తమాషాలు.

పైడి వెంకటావుగారు.

1 "మీరు బాల్యవివాహాలు పనికిరావు-వితంతు వివాహాలు దేశంలో ప్రబలిపోవాలి" అంటూ బల్లలు బద్దలుకొట్టారుకదా, మీఇంట్లో ఒక వితంతు వివాహమైనా చేసారా?

"ఎందుకు మీకాపిచ్చి, చూస్తూఉండండి-నాకు అమ్మాయి పుట్టితే వితంతువివాహం చేస్తానో లేదో."

2 "మాఅబ్బాయి వట్టివెధవండి, తెలివితక్కువ చవలమొహ్నాడు. వట్టిశుంఠ-సోమరితనం బాగా అబ్బింది.—"